# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 29 మే, 2024 | పేజీలు : 4



మెయిన్‌లో...

**మతతత్వవాదాన్ని తిప్పికొట్టేలా ఎన్నికల ఫలితాలు**

# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశం**




**ప్రజాపక్షం /నల్లగొండ :** జూన్ 4వ తేదీ నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని జిల్లాలలో ఏర్పాట్లను జూన్ 1 లోపే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అదనపు సీఈవోలు సర్ఫ రాజ్ అహ్మద్ ,లోకేష్ కుమార్, డిప్యూటీ సి ఈ ఓ,పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు అని ఏర్పాట్లు పూర్తికి తగు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా ఎస్‌పి చందనా దీప్తి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్‌ఓ డి. రాజ్యలక్ష్మి, ఆర్డిఓ రవి, డిఎస్పి శివరాం రెడ్డి ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీపరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉండాలి



**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**

**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ :** గ్రూప్స్, డిఎస్‌సికి ఇతర పోటీ పరీక్షలకు ఉపయోగ పడే విలువైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో గ్రంథాలయంలో అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్స్, డిఎస్‌సి పరీక్షల సమయంలో దగ్గరగా ఉన్నందున విజయవకాశాలకు చేరాలంటే ఎక్కువ దృష్టి పెట్టి చదవాలన్నారు. గ్రంథాలయంలో గ్రూప్ 1 పరీక్షలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు అన్ని పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి గ్రంథాలయాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో బోరు అవసరం ఉందని సిబ్బంది తెలపగా ఓర్పాటు చేసేందుకు కృషి చేస్తాన్నారు. ఇన్‌చార్జీ సెక్రటరి సీతారామశాస్త్రీ, రంగారావు, శ్యామ్‌సుందర్ రెడ్డి, భాస్కర్ ఉన్నారు.

# బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్‌రూమ్‌కు సీల్


మెయిన్‌లో...

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్


మెయిన్‌లో...

# జిపి కార్మికుల పెండింగ్ వేతనాలివ్వండి



మెయిన్‌లో...

# ఎడమకాలువ కట్ట తవ్వి... మట్టి తరలింపు!

**ప్రజాపక్షం/ హాలియా :** సామాజిక బాధ్యత కలిగిన వృత్తిలో కొనసాగుతూ... ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన వారే వాటిపై కన్నేసి... అక్రమాలకు పాల్పడుతూ స్వలాభం కోసం వాటిని ధ్వంసం చేస్తున్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్ ఎడమ కాలువను వేల కోట్ల రూపాయలతో ఆధునికరించినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా అవి ధ్వంసం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే సాగర్ నియోజకవర్గం లోని అనుముల మండల పరిధిలో గల చెక్ పోస్ట్ నుండి నల్గొండ వెళ్లేదారిలో ప్రధాన బ్రిడ్జి పక్కన కాల్వకట్టను ఆధునికరించి సుమారు 40 ఫీట్ల మేర వెడల్పుతో పటిష్టంగా కట్టను నిర్మించారు. కాల్వకు భద్రత కల్పించే కట్ట మట్టిపై దృష్టిపడిన కొందరు గుట్టు చప్పుడు కాకుండా కల్వకట్టకున్న మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు సామాన్యులు కూడా ఈ మట్టిపై కన్నేసి తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో కట్ట దెబ్బతిని కాల్వ ఉనికికే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత ఎన్ఎస్పి అధికారులు అటువైపు కూడా తొంగి చూడకపోవడంతో మట్టి మాఫియా చేస్తున్న కొందరు దళారులు యదేచ్ఛగా కాలువ కట్టమట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్న ఒకరు నలుగురుతో నారాయణ అంటూ కాల్వకట్టకు ఒక పెద్ద జెసిబి ని ఏర్పాటు చేసి ఒక నాలుగు ట్రాక్టర్లతో కాల్వ కట్టను తవ్వి ఆ మట్టిని తన సొంత పొలంలో తరలిస్తున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. బాధ్యత కలిగిన ఉద్యోగం లో కొనసాగుతున్న సదరు వ్యక్తి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ తన సొంత లాభానికి వాడుకుంటున్న తీరు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. విషయం తెలుసుకున్న కొందరు పాత్రికేయులు సంఘటన స్థలానికి వెళ్లి ఫోటోలు తీస్తున్న వారిని చూసిన ఆ ఉద్యోగి అక్కడ నుంచి పారిపోవడం గమనార్హం. ఇదే విషయమై సంబంధిత ఎన్ఎస్పీ డీఈ గోపీనాథ్ వివరణ కోరగా మాట్లాడుతూ పాత్రికేయులు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకు వచ్చారని వెంటనే అక్కడున్న వర్క్ ఇన్స్పెక్టర్ ని సంఘటన స్థలానికి పంపించినట్లు చెప్పారు. ఎవరైనా ఎన్ఎస్పి కాల్వకట్టను తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## జాతీయ మానవహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా నరేష్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జాతీయ మానవ హక్కుల సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బండి నరేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల సంఘంలో నిస్వార్థంగా పని చేస్తూ అందరికి న్యాయమైన సేవలు అందిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌బి. రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్‌పాషా, జిల్లా కోశాధికారి పెద్దిశెట్టి సత్యనారాయణలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాకారులకు పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా మరియు యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాకీ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. వేసవి సెలవులలో విద్యార్థులు హాకీ క్రీడను శ్రద్ధతో నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ క్రీడాకారులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు లవకుమార్, కోచ్ గంగాపురం రాము, జాతీయ హాకీ క్రీడాకారిణి మర్రి కల్పన, సీనియర్ క్రీడాకారులు ఎలుగు శేఖర్, ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



**ప్రజాపక్షం/చిట్యాల :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతిని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు, అభిమానులు మంగళవారం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడిగె విజయ్‌కుమార్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గొపగోని నర్సింహ్మా, బుస్సు మధుసూధన్, మండలోజు శ్రీనివాసచారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పందిర్లపల్లి చెరువును పరిశీలించిన ఆర్‌డిఒ

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పందిర్లపల్లి చెరువును ఆక్రమిస్తున్నారని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య సోషల్ మీడియాలో వైరల్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆర్డీవో శ్రీనివాస్‌రావు హుటాహుటిని సిబ్బందితో పందిర్లపల్లి చెరువు వద్దకు చేరుకొని అక్కడ జేసీబీతో చెరువు శిఖం భూమిని చదును చేస్తుండగా వెంటనే జేసీబీని సీజ్ చేశారు. అదే విధంగా చెరువు శిఖం భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్న వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జనార్ధన్‌ను ఆదేశించారు. చెరువు శిఖం భూమికి వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని, నివేదిక సమర్పించాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయక్, మండల సర్వేయర్ డీఈఈలను ఆదేశించారు. అదేవిధంగా మండలంలోని రుద్రారం గ్రామంలోగల రుద్రప్ప చెరువు 320 ఎకరాల్లో ఉండగా 160 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఆర్డీవో తెలిపారు. చెరువు శిఖం భూమి చుట్టు హద్దులు పెట్టాలని డీఏఈను ఆదేశించారు. ఆయన వెంట ఆర్‌ఐలు సత్యనారాయణ, టి.రామకృష్ణలు ఉన్నారు.



## శ్రీచైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. మంగళవారం శ్రీ చైతన్య స్కూల్‌ను సీజ్ చేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీబిగూడెం దగ్గర సిబిఎస్ఈ సెంట్రల్ స్కూల్‌కి ఏలాంటి అనుమతులు లేకుండా యాజమాన్యం కొత్త బ్రాంచిలను ప్రారంభిస్తుందన్నారు. కార్పొరేట్ విద్య పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ధరనార్జనే లక్ష్యంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా అడ్మిషన్లు ఇస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సూరం విజయ్ రెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ వర్కర్స్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/చిట్యాల :** పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో చెల్లించి వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పని చేస్తున్నా సకాలంలో వేతనాలు అందకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని నగేష్ హెచ్చరించారు. యూనియన్ నాయకులతో కలిసి స్థానిక ఎంపిడివో జయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహంకాల బాలమ్మ, వలిగింద లింగయ్య, కాసర్ల యాదయ్య, ముదిగొండ లలిత, మహంకాళి సత్తెమ్మ, మేడి లక్ష్మమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** టీడీపీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు 101వ జయంతిని పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను దేశంలో ఎవరూ ప్రవేశపెట్టలేదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు నసీరొద్దిన్‌బాబా, నాయకులు మాన్యనాయక్, చిలకల వెంకన్న, నూకపంగు కాశయ్య, మచ్చ సైదులు, ఉప్పలపాటి గోపాలకృష్ణ, గంధం శ్రీనివాస్, ఏచూరి అనంతరాములు, చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, బొంగరాల మట్టయ్య, శంకర్ రావు, ప్రభాకర్, కాంతాచారి, వెంకటేశ్వర్‌రావు, కనకయ్య, చెన్నయ్య, నవీన్, సైదులు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



### తెలుగువాడి ఆత్మగౌరవాన్ని పెంచిన నాయకుడు ఎన్‌టిఆర్ : ఎమ్మెల్యే

తెలుగువాడి ఆత్మగౌరవాన్ని పెంచిన గొప్ప నాయకుడు ఎన్‌టీఆర్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నటనతో తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకోవడమే కాదు పాలనలో తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని పెంచిన గొప్ప నాయకుడు ఎన్‌టీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** జూన్ 1న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని గోవిందాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో చేస్తున్న జయంతి వేడుకల ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజున ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు 6వేల మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వర్లు,చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి,కోల నాగేశ్వరరావు, శ్రీనివాస్,అంజిరెడ్డి,పిచ్చయ్య,వీరబాబు,ఆదినారాయణ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపిపి పరామర్శ

**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాచకొండ తుసలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య మంగళవారం తులసమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.

## మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపాలిటీలోని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన చిలుకూరు పరమేష బాబు గత మూడు రోజుల క్రితం అకాల మరణం చెందడంతో ఇట్టి విషయం తెలుసుకున్న గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మంగళవారం మృతుడు పరమేష బాబు కుంటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్న వారు ఇలాంటి నిరుపేద కుటంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్ యాదవ్, పున్న భిక్షమయ్య, రావిరాల రాజేంద్ర ప్రసాద్, ఏలే సుధాకర్, జూలూరు వెంకటేశం, యాదగిరి, తిరందాసు ఉమాశంకర్, చెరుపల్లి సాయి, గంజి నర్సింహ్మా, గంజి బిక్షం, జూలూరు మల్లేష్, గుండు సంతోష్, కర్నాటి రామకృష్ణ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులపై ప్రభుత్వానికి ఎందుకు వివక్ష



**ప్రజాపక్షం / మాడుగులపల్లి :** ఆరు నుంచి పది నెలలుగా జీతాలు లేవు మేమెట్లా బతికేది మాపై ప్రభుత్వం ఎందుకు కక్షగట్టింది. అందరి ఉద్యోగులకు ఇచ్చినట్టు మాకు కూడా నెలనెలా ఇచ్చి ఆదుకోవాలని గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ సఫాయి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరీడు పొడవక ముందే ఇంటింటా తిరుగుతూ చెత్తబండి వచ్చిందమ్మా.. తడి పొడిచెత్త వేరుచేసి ఇవ్వండమ్మా..అంటూ గ్రామంలో తిరుగుతూ ఊరును శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికుల బాధలు వర్ణణాతీరం. పొద్దంతా కూలి పనిచేసి వచ్చిన డబ్బులతో పూట గడుపుకొనే ఈ రోజుల్లో ఆరు నెలులుగా వారికి జీతాలు అందడం లేదు. మాడుగులపల్లి మండలంలో సుమారు 80 మందికి పైగా సఫాయి కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత ఆర్నెల్ల నుంచి జీతాలు రావడం లేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో వారి బాధలు చూడలేక కార్యదర్శులు బయట అప్పుతెచ్చి రెండు, మూడు నెలల జీతాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలను నడపడం మునుపెన్నడూ లేనంత భారంగా మారిందని, పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే బాగుండేదని కార్యదర్శులు అంటున్నారు. రోజూ శుభ్రం చేసి, ఊరులోని చెత్తను తొలిగిస్తున్న తమకు జీతాలు చెల్లించాలని సఫాయి కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తిరుమల స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండేటి నర్సయ్య తదితర సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

## లింగమంతులస్వామి చల్లగా చూడాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్) :** శ్రీ లింగమంతుల స్వామి అందరిని చల్లగా చూడాలని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి వేడుకున్నారు. మంగళవారం మండలంలోని గట్టికల్లు గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం శ్రీ లింగమంతులస్వామి జాతర సందర్భంగా రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు వ్యవసాయ సాగులో ఏలాంటి లోటుపాటులు లేకుండా చాడాలని స్వామివారిని కోరినట్లు చెప్పారు. అనంతరం వీరడోలు మోగించి భక్తులతో సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామికి పంచామృతాభిషేక పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ దేవాలయంలో ఉన్న క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామివారికి ఆలయ అర్చకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల్లో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, 108 తమలపాకులచే ఆకుపూజపూ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి ఈవో టి.వెంకటచలపతిరావు,అర్చకులు హరీష్ కుమారచార్యులు,మనోహరచార్యులు,వీరరాఘవరావు,రవివర్మ,ముడుంబై లక్ష్మి, అరుణమ్మ, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి,కిరణ్ గౌడ్,రమేష్,ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## చండూరులో ఎన్టీఆర్ జయంతి



**ప్రజాపక్షం/చండూరు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను చండూరు మున్సిపల్ పట్టణంలో భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భగా పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడ బిక్షం, అబ్బనబోయిన అంజయ్య , గంట అంజయ్య, అనిల్ కుమార్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మునగాల :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల గోపాలరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. చంద్రబాబునాయుడు సారధ్యంలో నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగిలి గోపి, మోహన్ రావు, రాఘవేందర్‌రావు, మాధవరావు, మామిడి గురునాధం, అశోక్, సైదా, రఘు, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహపురంలో...**

మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు, డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి గోపి, భారీ లక్ష్మయ్య, పుల్లూరి ఆదినారాయణ, కన్నెబోయిన విజయ్, శ్రీను, వెంకన్న, రేపూరి బాబు, వాసు, వెంకయ్య, షేక్ మన్సూర్, బ్రహ్మయ్య, పుల్లయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మరణంలేని జననం ఎన్‌టిఆర్‌ఆర్‌ది



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 జయంతి వేడుకలను పట్టణంలో తెదేపా జిల్లా వాణిజ్యసెల్ నాయకులు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సుంకరి క్రాంతికుమార్,నిమ్మగడ్డ సుబ్బారావు,పాతూరు శ్రీనివాసరావు,అరబండి కిరణ్,చిట్టిబాబు,యారవ సురేష్, నారాయణ, చెరుకూరి రవి,అల్లు భూషణం,సుంకరి ప్రదీప్తి,పాల్వాయి అనిత,నిమ్మగడ్డ పూర్ణ, పుల్లయ్య,సామ సైదులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్ :** గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే పద్మ అవార్డుల సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి కె జగదీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు కళారంగం, సామాజిక సేవ, ప్రజా సేవ, విజ్ఞాన శాస్త్రం, ఇంటనీరింగ్ వ్యాపారము, పరిశ్రమలు, వైద్యశాస్త్రం, సాహిత్యము, విద్య, క్రీడా రంగాలతో పాటు ఇతర రంగాల్లో చేసిన కృషి, సాధించిన విజయాలు వివరిస్తూ(800 పతాలకు మించకుండా) తగిన ఆధారాలు జోడిస్తూ https://padmaawards.gov.in వెబ్ సైట్‌లో జూన్ 2లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలతో కూడిన పేపర్ క్లిపింగ్స్, పఠోలతో సహా 4 సెట్లు జీరాక్స్ ప్రతులు జూన్ 3లోపు కలెక్టరేట్ కార్యాలయంలోని రూం నెంబర్ ఎస్4లో జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో అందజేయాలన్నారు.

## ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజుల పాటు జరగనున్న హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం కలశస్థాపనతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించంచారు. పూజల్లో సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి ఆరోగ్య బీమా కల్పించాలి



**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్ :** వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆశ కార్యకర్త ఉదయ శ్రీ సంతాప సభలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారి డాక్టర్ వెంకటమణతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వ్యవస్థలో పలు రకాల వ్యాధులను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పలు రకాల వ్యాధులబారిడన పడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఉదయశ్రీ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందన్నారు. కాసరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వైద్య అధికారులు, యూనియన్ నాయకుల సహకారంతో సేకరించిన రూ. 60వేల ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మవతి, జానీబేగం, విజయ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్



**ప్రజాపక్షం/కోదాడ :** తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్ అని తెలంగాణ టిడిపి మహిళా కార్యదర్శి ఉప్పగండ్ల సరోజ, ముత్తినేని సరోజ అన్నారు.మంగళవారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహానీయుడని,బడుగు,బలహీనవర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ, రాజకీయరంగంలో తనదైన శైలిలో ప్రజల ఆదరాభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర,జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకవచ్చారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# లేబుల్ సరిగాలేని విత్తనాల అమ్మకం నిలుపుదల

విత్తన షాపుల్లో ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** విత్తన ప్యాకెట్లపై లేబుల్ సరిగా లేని కంపెనీల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు ఆలేరు ఏడిఏ స్వాడ్ బృందం అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలంలో పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్య అగ్రిటెక్, తిరుమల, ధాన్యలక్ష్మి కంపెనీలకు చెందిన వరి విత్తనాల బ్యాగులపై డేట్ ఆఫ్ టెస్టింగ్, డేట్ ఆఫ్ ప్యాకింగ్ వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వెల్లడించారు. డీలర్లు విత్తనాలను తీసుకువచ్చేటప్పుడే లేబుల్స్ ను పూర్తిగా చూసి రైతులకు అమ్మకాలు చేయాలని సూచించారు. బిల్లులు లేకుండా విత్తన కొనుగోలు చేయవద్దని రైతులకు తెలిపారు. గుర్తింపు పొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. నారాయణపురం ఏవో నాగరాజు, మోత్కూర్ ఏ వో స్వప్న ఉన్నారు.



## సారాజిపేట నుండి కొండగట్టుకు పాదయాత్ర

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం సారాజిపేట గ్రామానికి సంబంధించిన ఆంజనేయ స్వామి మాల వేసుకున్న గ్రామస్తులు 41 రోజులు హనుమాన్ మాలధారణ ధరించి మంగళవారం గ్రామం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ప్రాంతానికి పాదయాత్రగా గ్రామానికి చెందిన వెంకటేష్ కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల ధారణ వల్ల మనసుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. పాదయాత్రగా వెళ్లడం రెండవ సారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిజెయు ఆలేరు మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షులుగా చింతకింది వెంకశ్వర్లు మంగళవారం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వంగరి శివ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి శ్రావణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా శనిగరం శ్రీనివాస్, కోశాధికారిగా చింతకింది కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నరేష్, అంబిక తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో డిపిఒ సందర్శన



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని కొండాపూర్ గ్రామంలో డిపిఒ సునంద పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. నర్సరీ, స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్లను సందర్శించారు. మండలంలోని అన్ని గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న స్మశానవాటికలను, సెగ్రిగేషన్ షెడ్లను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ కిషన్, పంచాయితీ కార్యదర్శి కోల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశరాజకీయాలను మలుపుతిప్పిన నేత ఎన్‌టిఆర్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశ రాజకీయాలను మలుపు తిప్పిన నాయకుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు అని అభిమాన సంఘం, టిడిపి నాయకులు అన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో మంగళవారం నందమూరి తారక రామారావు మహజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి సంఘం నాయకులు మాట్లాడుతూ సినిమా పరిశ్రమకు దేశానికి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు అజరామరమని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి ఈ భూమ్మీద మనుషులు ఉన్నంతవరకు అందరి మనసుల్లో గుండెల్లో చిరస్థాయిగా గుర్తుంటారని ముఖ్య నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుణిగంటి మల్లేశం గౌడ్, పోతగళ్ళ దానయ్య, రామిడి జంగారెడ్డి, ఇబ్రహీంపట్నం అంజయ్య, చేరాల నరసింహ్మ, భారత భూషణ్, వల్లందాసు బక్కయ్య, పగడాల సత్యనారాయణ,సీత కృష్ణ, బైరు లక్ష్మయ్య, జానకిరామ్, భారత గిరివాసు, సీత సత్యనారాయణ, సీత నర్సింహ, భోగ రఘు కొండమడుగు మైసయ్య,కార్యదర్శి నర్ల రాజు యాదవ్,ఆకుల సత్యం,వేముల వాసుదేవ్, అభిమానులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాజీ వార్డు సభ్యులు కడకంచి బీరయ్య హమాలి సంఘం అధ్యక్షులు మారబోయిన పరశురాములు నోముల యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల వెంకటేష్, ఐల స్వాతి రాము, కర్రె కిష్టయ్య, సంతోష్, గణేష్, మల్లేష్, వెంకటేష్, కరుణాకర్ మంగళవారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉట్కూరు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు అంజయ్య, మాజీ వార్డు సభ్యులు పద్మరాజు, మత్స్యశాఖ మండల ఉపాధ్యక్షులు సిద్ధులు, పాల సంఘం చైర్మన్ కృష్ణ భాస్కర్, శ్రీనివాస్, కర్ణాకర్, ఉమేష్, నరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వానకాలం సాగు సన్నద్ధంపై అవగాహన



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం బైరం నగరంలో రైతులకు విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు వానకాలం సాగుపై మంగళవారం గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకొని కొనుగోలు చేశాక బిల్లు రసీదు తప్పకుండా తీసుకోవాలి, విత్తనాల ప్యాకెట్లను బిల్లు రసీదులను పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదని, విత్తనాలు అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి చేరవేయాలని రైతులకు సూచించారు. వరి పంట వేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువుల జీలుగ, పెసర పంటలను సాగు చేసుకుని వంట వేసేముందు వీటిని పొలంలో కలియదున్నాలన్నారు. వీటి వలన భూసారం పెరుగుతుంది. విత్తనాలను నీళ్లలో సరైన ప్రేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మహేందర్, విజయభాస్కర్ రెడ్డి, వీరస్వామి, ప్రభాకర్, మల్లేశం, సాయిలు, బీరప్ప, భూమయ్య, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/బొమ్మలరామరం :** ప్రమాదవశాత్తు లిఫ్ట్ పై నుండి జారిపడి మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు. మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన మేకల సత్యనారాయణ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు లిఫ్ట్ పనిచేస్తూ పై నుండి జారిపడి మృతి చెందాడు విషయం తెలుసుకున్న తన పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలాల్ పూరం(20052006) బ్యాచ్ విద్యార్థులు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి మంగళవారం రోజు లక్ష రూపాయల ఫిక్సిడ్ సహాయం అతని కూతురి పేరుమీద డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులోనే మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జలాల్ పూరంలో 10వ తరగతి వరకు చదివి అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తుచేసుకున్నారు. వారి స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, సురేష్, పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** అనాజిపురం గ్రామంలో విద్యుత్ లోవొల్టేజి, లూజ్ లైన్, అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం అనాజిపురం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని కరెంట్ డీఈ మల్లికార్జునకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఎప్పుడు వేసిన విద్యుత్తు లైన్లు పాతవిగా మారడం, లూజు కావడం, తరచుగా కరెంటు పోవడం, లో వోల్టేజి, విద్యుత్తు వైర్లు తెగిపోవడం లాంటివి జరగడం వల్ల గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనరు. వోల్టేజ్ సమస్య వల్ల విలువైన టీవీలు, ఫ్రిడ్జ్, కరెంటు మోటార్లు ఖర్చు కాలిపోతున్నాయనరు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సావర్కర్ 141వ జయంతి

**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** వీర సావర్కర్ త్యాగం, సాహసం,దృఢ సంకల్పం నేటి యువతకు నిరంతర స్ఫూర్తిదాయకమని భారత్ వికాస్ పరిషత్ బ్రాంచి సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు అన్నారు. స్వాతంత్ర సమరయోధుడైన వీర సావర్కర్ 141వ జయంతిని చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో యువతను భాగస్వాములు చేయడంలో వీరసావర్కర్ కీలక పాత్ర పోషించారు. నాడు దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించిన గొప్ప సంఘ సంస్కర్త తెలిపారు. సామాజిక సమానత్వం,సామాజిక న్యాయం కోసం సావర్కర్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు చీకూరి వెంకటేశం, కార్యదర్శి నేదునూరి గణేష్, నాయకులు చిలువేరు సత్యనారాయణ, రాచమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.